KONNECTIONS
We make the right impact

Name of the Publication: Sakshi

Date: 09.11.2014

Page No: 02

Edition: Hyderabad (Maheshwaram)

Headline: Big steps taken for public health

# పేదల సంక్షేమానికి పెద్దపీట

- ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి
- చిన్న తుప్రకుర్దు గ్రామంలో పింఛన్ల పంపిణీ





**లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, తుమ్మలూరులో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే**

మహేశ్వరం:

పేదల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, వారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి వృద్ధాప్య, వికలాంగ, వితంతువులకు పింఛన్లు అందిస్తున్నామన్నారు. మండలంలోని చిన్న తుప్రకుర్దు గ్రామంలో శనివారం ఆసరా పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు,బలహీనవర్గాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తు.చ. తప్పకుండా నెరవేరుస్తామన్నారు. గత ప్రభుత్వంలో ఒక్కో వృద్ధురాలికి నెలకు రూ.200 పింఛన్ వచ్చేదనీ, టీఆర్‌ఎస్ ప్రభుత్వంలో దానికి ఐదు రెట్లుగా రూ.1000లకు పెంచి అందిస్తుందన్నారు. వికలాంగులు, వితంతవులకు నెలకు రూ.1500 ఇస్తున్నామని తెలిపారు. బంగారు తెలంగాణ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. పింఛన్లు, రేషన్ కార్డులు తొలగిస్తున్నారనే వదంతులు నమ్మొద్దన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అంతకు ముందు వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఆసరా పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ యాదగిరిరెడ్డి, టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొత్త మనోహర్‌రెడ్డి, ఎంపీపీ పెంటమల్ల స్నేహ, జెడ్పీటీసీ నేనావత్ ఈశ్వర్‌నాయక్, సర్పంచ్ దేశాల బాలమ్మ, ఎంపీటీసీ సభ్యుడు టిక్యానాయక్, వైస్ ఎంపీపీ ఎం.స్వప్న, తహసీల్దార్ కె.గోపీరామ్, ఎంపీడీఓ నీరజ, అమీర్‌పేట్ ఎంపీటీసీ సభ్యుడు తొంట రాములు, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, వీఆర్వో శ్రీనివాస్‌గౌడ్ పలువురు టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరాలు గ్రామాలకు విస్తరించాలి: ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

మహేశ్వరం: గ్రామీణ ప్రాంత ప్రజలకు మ్యాక్ ప్రాజెక్ట్ సంస్థ ఉచిత వైద్య శిబిరాలను మరింత విస్తరించాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. తుమ్మలూరులో శనివారం ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు సామాజిక సేవా కార్యాక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేదలకు మరిన్ని ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని, వాటికి ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. ఈ శిబిరాన్ని ఆపోలో హాస్పిటల్, రక్త దాన శిభిరం రెడ్ క్రాస్ సౌజన్యంతో నిర్వహించారు. ఈ శిబిరంలో తుమ్మలూరు, మహేశ్వరం, లేమూరు, తుక్కుగూడ, ఇమాంగూడ, మంఖాల్, మోహబత్‌నగర్ తదితర గ్రామాల ప్రజలు వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రోగులకు ఉచితంగా మందులు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మ్యాక్ డైరెక్టర్ శ్రీమిర్‌నాసర్ అలీ, ఎండీ.అచ్చిరెడ్డి, మ్యాక్ హెడ్ రాజు, ఎంపీపీ పెంటమల్ల స్నేహ, గ్రామ సర్పంచ్ యాదమ్మ, ఉప సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు నర్సింహయాదవ్, టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొత్త మనోహర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కూన యాదయ్య, పలువురు మ్యాక్ ప్రాజెక్ట్ అధికారులు, టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.